

కథ

# గుప్పెట్లో రహస్యం

## వడలి రాధాకృష్ణ

పరాయి ప్రాంతం నుండి- పదేళ్ళ తర్వాత తమ స్వంత రాష్ట్రానికి వచ్చారంటే ఎవరికైనా ఆనందంగానే ఉంటుంది. ఇప్పుడు కోమలికి సరిగ్గా అలాగే ఉంది.

అస్సాం వెళ్ళి పదేళ్ళయింది. నిరంతరం తనవారిని తన ప్రాంతాన్ని తలుచుకోవడం తప్ప ఇటుగా అప్పట్నుంచీ రావడం వీలుకాలేదు. ఇన్నాళ్ళకి, ఇప్పుడిలా... స్వంత రాష్ట్రం, భాష, మనుషులు... కోమలి చాలా రకాలుగా అక్కడి అనుభూతుల్ని ఆస్వాదిస్తోంది.

'ఈ తెలుగు భాషా కోలాహలాన్ని చూసి ఎన్ని రోజులయిందో!' భర్త ఛటర్జీకి బ్యాంక్‌లో మేనేజరుగా ప్రమోషన్ వచ్చి అస్సాంకి ట్రాన్స్ఫర్ అయి పరాయి రాష్ట్రం వెళ్ళిపోయిన తర్వాత ఇటు వైపుకు రావడమే తగ్గిపోయింది. అందులోను ఇద్దరు పిల్లలు, వాళ్ళ సంరక్షణ, చదువులు.

'మీరూ వస్తే బాగుంటుంది!'

'నీకు తెల్సు కదా! ఆడిటింగ్ జరుగుతూందంటే ఆఫీసులో ఎంత బిజీ, మరెంత టెంక్షనూ...'

'... ... ...'

'నీకు తెలుసు కోమలీ, నీతో ప్రయాణాన్ని నేను ఎంతగా ఇష్టపడతానో. కానీ ఉద్యోగంలో కొన్ని కొన్ని సందర్భాలు తప్పించుకోలేకుండా ఉంటాయి. ట్రైటు అండర్‌స్టాండ్!'

'ఇట్స్ ఒకే!' కారు స్టార్ట్ చేశాడు ఛటర్జీ.

భర్త రాకపోవడం కొంత ఇబ్బందికరంగానే ఉంది కోమలికి. కానీ అర్థం చేసుకోగలదు. నిజం చెప్పాలంటే ఇంత కాలంగా అర్థం చేసుకుంటూనే ఉంది. హి ఈజ్ వెయిటింగ్ ఫర్ విజయవాడ ట్రైన్.

'హాయ్ కాశ్!' ఆనందంతో అరచినంత పనిజేసింది కోమలి.

కాశ్యప్ ఉలిక్కిపడ్డాడు.

టికెట్ కోసం కౌంటర్‌లోకి చాపిన తన చేతిని బయటకు తీసి వెనక్కి తిరిగి ఇరువైపులా చూసుకున్నాడు.

'కాశ్!' ఎప్పటి పేరది... ఎన్ని సంవత్సరాల క్రితం పిలుపది.

కాశ్యప్‌కి తెలుసు ఆ పేరుతో ఆప్యాయాన్ని ఒలకబోసేది కోమలి ఒక్కతేనని. ఆమె గుండె లయ అతని చెవులకు లీలగా అందుతూనే ఉంది.

'అవును కోమలే!'

ఎదురుగా కోమలి అతని చేతుల్ని గట్టిగా నొక్కుతూ 'వాటే ప్లెజెంట్ సర్‌ప్రయిజ్ కాశ్!!'

ఆనందం అతని హృదయాన్ని కమ్మేసింది. అసలు మాటలు రావడం లేదు. కొన్ని నిమిషాల ఉక్కిరి బిక్కిరి నుండి క్రమంగా తేరుకున్నాడు.

'ఆంధ్రాకి ఎప్పుడొచ్చావ్ కోమలీ!' చెప్పింది.

'... ... ఇంటికి రావచ్చుగా!'

'వద్దామనే అనుకున్నా. కానీ మీరొచ్చినట్లు తెలీదుగా!'

'అన్నట్లూ ఆయన్ని చూడలేదు కదూ. ఛటర్జీ కూడ ఇక్కడకు వచ్చారు!

'ఎస్! ఆయనది పెద్ద ఉద్యోగమని తెలుసు'.

కోమలికి బయటవారి దగ్గర దర్పం వెళ్ళబుచ్చడం మహా ఇష్టం. తన భర్త ఉద్యోగం, హోదా, కారు, బంగ్లా ఇత్యాది విషయాలన్నీ ఏమాత్రం అవకాశం వచ్చినా ఏకరువు పెడుతూంటుంది.

కానీ కాశ్యప్ దానికి మినహాయింపు. తన దర్పాన్ని కాలదన్ని అతని దగ్గర తాను తానుగా మాత్రమే మాట్లాడటానికి ఇష్టపడుతుంది.

కారణం తను, తన జీవితం, పెళ్ళికి ముందరి కోమలి కాశ్యప్‌కి క్షుణ్ణంగా తెలుసు కనుక. ఇంకా చెప్పాలంటే ఆతనితోటి స్నేహాన్ని ఎంజాయ్ చేస్తూంది. పది సంవత్సరాల క్రితం తన తండ్రి వ్యాపారరీత్యా బాగా చితికిపోయాడు. రాత్రికి రాత్రి ఊరును విడిచి ఎవరికీ తెలియని ప్రాంతానికి గుట్టుగా వెళ్ళిపోవలసి వచ్చింది. లేకపోతే ఆతనితోటి ఆ ఇష్టాన్ని చంపుకోగలదా? నెవ్వర్.

తండ్రికి కష్టాలు కొనితెచ్చిన ఆ కాలంలో కాశ్యప్‌తోటి కనీస స్నేహాన్ని కూడ కలదన్నుకోక తప్పలేదు ఆనాడు. అప్పటినుండి మామూలు పలకరింపులు కూడా కరువైపోయాయనే చెప్పాలి!

కోమలి ఊహలన్నీ అప్పటి మహాబలిపురం ట్రిప్ చుట్టూనే తిరుగాడుతున్నాయి. అది ఎందుకో చౌకబారుదిలా అనిపించలేదు ఆమెకు. అన్ని సంవత్సరాల స్నేహంలో మాటలతో మురిపించాడే తప్ప హద్దులు మీరినది లేదు. హద్దుల మురిపాలను ఎప్పుడూ పాటిస్తూనే ఉన్నాడు కాశ్యప్.

అవి వింతా అనిపించాయి మొదట్లో ఆమెకు అసలు ఆ మాటలు అన్నది కాశ్యపేనా! మౌనం సమాధానం అయింది ఆమెకు.

'సారీ! మన స్నేహాన్ని దుర్వినియోగం చేస్తున్నాననుకుంటే'.

చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో ఓ వ్యంగ్యం తాలూకు ఆర్ధ్రత కన్పిస్తోంది. ఇష్టపడి దగ్గరవాలనుకున్నాడు తాను. మనసా కోరుకున్న వ్యక్తిని కాదనడానికీ కారణం- కానరాలేదామెకు.

షి సెడ్ 'యస్'.

దె వాంట్స్ టు నో, వాట్స్ ద బిహైండ్ ఇట్!

ఆ ప్రపోజల్  అంతా వయసు ఉద్రేకంలో ఉన్న కాశ్యప్‌దే.

దానినే తానూ ఓ ఉద్రేకంతో మమేకమై యాక్సెప్ట్ చేసింది. మహాబలిపురంలో ఒకటి ఒకటిలో ఐక్యమై ఒకటిగా మిగిలిపోవడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి.

'కట్టుబాట్లు ఉండాలి, గౌరవంగా బ్రతకాలి.

ఆత్రపడక కొంత కాలమాగుదామయా!'

తనకిష్టమైన సినిమా పాట చరణం కోమలిని మరోసారి ఆలోచింపజేసింది. ఆమె మాట అతనిలోని వివేకానికి మేలుకొలుపు అయింది.

ఏవేవో ఊహించుకున్నవారు వారుగానే మిగిలిపోయారు. కోమలికి అంతా ఓ కలగా ఉంది. ఓ అనురాగ ధార నైతిక ధర్మానికి విలువనిచ్చినా ఆ వెసు

లుబాటు పునరపి జననాన్ని పొందుతూనే ఉంది.

'చాలా సంవత్సరాలయింది చూసి'.

'అవును ఛటర్జీ ఫ్రెండ్ ఇంట్లో మేరేజికి వెళుతున్నాను.

ఎవరి టికెట్స్ వాళ్ళు పర్చేజ్ చేసుకున్నారు.

దె ఆర్ మూవింగ్ ఇన్ ద ట్రైన్.

'పెళ్ళయిందా!' తల అడ్డంగా ఊపాడు.

'అంటే'

'జవాబు నీకు తెలియంది కాదు!' ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు.

ఆమె కళ్ళు చాలా చలాకీగా రెపరెపలాడుతున్నాయి. అప్పుడూ ఇప్పుడూ అదే తీరు. 'నాకు మరో మనిషితోటి ఆ ఆలోచన...'

కాశ్యప్ వ్యక్తిత్వం గురించి ఆమెకు సంపూర్ణంగా తెలుసు. అతని గుండెలో తుళ్ళి కొలుస్తూనే ఉంది కోమలి.

అవును ఆ అమ్మాయి తన ఊహల్లోకి వస్తేనేగాని అతగాడికి ఎప్పుడూ నిద్ర పట్టదు. ఆమెనే ఊహించుకుంటూ... ఊహల ఊపిరిలో ఆలోచనల వేడిమిలో కాశ్యప్ గురించి, అతగాడి నిబద్ధత గురించి-కోమలికి అంతా ఎరుకే!

సో షి డిసైడెడ్ టు హావ్ ఎ సెక్స్ విత్ హిమ్.

'హోటల్ హేలాపురిలో కాన్ఫరెన్స్... నాకు చాలా ఇంపార్టెంటు' చెప్పింది.

మనసు విప్పిన ఆమె హృదయంలోకి తొంగిచూశాడు.

పది సంవత్సరాల క్రిందటి తన పిచ్చి కోరికకు బదులు ఏదో అక్కడ లీలగా కన్పిస్తోంది. యస్ కాశ్! మైండ్ సహకరించదు. మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా మన శరీరాన్ని ఓ మనిషి తన చేతుల్లోకి తీసుకున్నప్పుడు, ఓ సర్టెన్ ఎక్స్‌టెంట్ తర్వాత మన శరీరం మనకు తెలియకుండానే విప్పారడం మొదలవుతుంది. కానీ అందులో మనసు లేదు. మాధుర్యం లేదు. ఓ రకంగా ఇన్నాళ్ళూ నేను అనుభవించిన సాన్నిహిత్యం అంతా అదే!

ఎప్పుడతను నన్ను కలుసుకోబోయినా

ఆ కట్టుబాట్లు ఉండాలి, గౌరవంగా బ్రతకాలి

ఆత్రపడక కొంత కాలమాగుదామయా అన్న పాట, నిన్ను కాదన్న వైనం నాకు ఎంతో దిగులుని చ్చేది'. 'సో ఇట్స్ ఓకే!'

విజయవాడ రైల్వే స్టేషన్‌లో దిగాడు. అతని వెనుక మౌనంగా నడిచింది. కాశ్యప్ కాదనలేదు.

'కాన్ఫరెన్స్‌కి వెళుతున్నాను. ప్రోగ్రాం ముగిసేసరికి సాయంత్రం ఏడు కావచ్చు. త్వరగా వచ్చేయడానికి ప్రయత్నం చేస్తాను.

నువ్వు అప్పటివరకు ఈ రూమ్‌లో ఒంటరిగా...'

వై నాట్ నవ్వింది. 'ఏటిఎమ్ కౌంటర్ ఈ హోటల్ ప్రక్కనే ఉంది. ఇది నా కార్డు పిన్ నెంబర్'.

'నా దగ్గర ఆ మాత్రం డబ్బు లేదనుకున్నావు కదూ!' పకపక నవ్వింది.

'కాదు. ఈ రోజు కోమలి నా మనిషి. కొన్ని గంటలబాటు నీ తోటి బాధ్యతల తాలూకు సంతృప్తిని మిగుల్చుకోవాలని'.

ఆమె కళ్ళు తృప్తిగా మెరిశాయి. ఆ ఏటిఎమ కార్డు మీది కాశ్యప్ ఫోటోని తృప్తిగా పరికించి చూసుకొంది.

ఎర్లీగా సెషన్స్ క్లోజ్ అయ్యాయనుకుంటా! 'టైమ్ చూసుకొంది. హోటల్ షాపింగ్ ఆరున్నర వరకూ మాత్రమే ఉంటుంది.

యు నీడ్ ఎనీ థింగ్!'

'ఓ తెల్ల చీర, ఫ్లాస్కో పంచె... ఇరవై మూరల మల్లెపూలు'.

హాయిగా నవ్వాడు కాశ్యప్!

ఫ్లాస్కో నిండా పాలు, కొన్ని స్వీట్లు పళ్ళు తీసుకొని షాపింగ అంతా పూర్తయిన తర్వాత తుళ్ళుతూ తన అడుగులలో అడుగులు వేస్తున్న ఆమె మనసులోని ఆరాధనా భావన అతన్ని తన్మయుణ్ణి చేస్తోంది.

'కట్టుబాట్లు ఉండాలి, గౌరవంగ బ్రతకాలి...' పాట వింటున్నావా. అయినా ఇప్పుడు దానికి మినహాయింపు అని చెప్పాగా.

ఆమె కొంటెతనానికి పకపక నవ్వాడు. డీలక్స్ ఏసి సూట్ అందంగా అలంకరించి ఉంది. అంతటా కోమలి టేస్ట్ కన్పిస్తోంది.

'ఇలాంటి సమయాల్లో తిండి మితంగా తినాలి'.

బేరర్ రైస్ వడ్డిస్తూంటే వారిస్తూ అంది. ఆమె ప్రతి అడుగూ అతనిలో అనుభూతులను పండిస్తోంది. 'అసలు ఆకలిగా లేదు!'

'మితంగా తినమంటే మీల్స్ అసలే ముట్టొద్దని కాదు'.

అతని ఒళ్ళు ముట్టుకుంటే వేడిమితో కాలిపోతోంది. కొంటెగా నవ్వుకుందామె! 'ఇటువంటివేళ స్నానం ముందు ఆడదే చెయ్యాలి!'

'నీ ఇష్టం!' మొత్తానికి స్నానాలు ఇద్దరూ ముగించారు.

బయట లాన్‌లో తెరలు తెరలుగా వీస్తున్న కృష్ణానది మీది గాలి ఆహ్లాదాన్ని కలుగజేస్తోంది. గోడ గడియారం పది గంటలు కొట్టింది.

'లెట్స్ మూవ్!' కోమలి కదిలింది.

ఎదురుగా వచ్చి నిలిచిన తన భార్య ప్రమీలను చూసి అవాక్కయిపోయాడు. అతనిలో మాటలు తడబడుతున్నాయి. గుండె దడదడ లాడుతోంది. ఒంటికి చెమటలు పడుతున్నాయి. వెన్నులో వణుకు ప్రారంభమయింది.

కోమలి నోట మాట రావడం లేదు. ఆమె ముఖంలో తాను మోసపోయానన్న భావన అగుపిస్తోంది.

'నీకు పెళ్ళి...' 'ఐ యామ్ సారీ!'

'సారీ కోమలిగారూ! ఒక భర్తగా కాశ్యప్ నా వాడు. మూడు ముళ్ళు వేసిన (భర్తని) వ్యక్తిని ఏ ఆడదీ ఇలా తెలిసి దూరం చేసుకోలేదు.

ఆ ముగ్గురి మధ్య ఓ భయానకమైన నిశ్శబ్దం, అవమానం అందరి ముఖాలలోను కన్పిస్తోంది. మౌనంగా ముందుకు నడిచింది ప్రమీల.

ఆమెను మౌనంగా అనుసరించాడు కాశ్యప్.

'మీరు ప్రమీల కాశ్యప్ వైఫ్ కదూ!' భావన్నారాయణ గుడి దగ్గర కన్పించిన ఆమెను ఆశ్చర్యంగా చూస్తూ అంది కోమలి.



యస్ కాశ్! మైండ్ సహకరించదు. మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా మన శరీరాన్ని ఓ మనిషి తన చేతుల్లోకి తీసుకున్నప్పుడు, ఓ సర్టెన్ ఎక్స్‌టెంట్ తర్వాత మన శరీరం మనకు తెలియకుండానే విప్పారడం మొదలవుతుంది. కానీ అందులో మనసు లేదు. మాధుర్యం లేదు. ఓ రకంగా ఇన్నాళ్ళూ నేను అనుభవించిన సాన్నిహిత్యం అంతా అదే!

అవమానకరమైన ఆ రాత్రి క్షణాలు పదే పదే గుర్తుకు వస్తున్నాయి ఆమెకు.

'... ... ...'

'కాశ్... అదే కాశ్యప్ ఏరీ!' తమాయించుకుంటూ అంది.

'కాశ్యప్ ఎవరూ!'

ఈ విస్తుబోవడం కోమలి వంతు అయింది.

'ఓ హేలాపురి హోటల్‌లో ఆనాటి కాశ్యప్ నా...'

'... ... ...'

నేను ప్రమీలా కాదు ఆయనకు భార్యనూ కాదు. ఓ రకమైన సిట్యుయేషన్‌లో ఇరుక్కున్నాను, బయట పడటానికి పది నిముషాలు భార్యగా నటించమంటే ఆనాడు అక్కడికి రావాల్సి వచ్చింది.

'... ... ...'

కోమలి నా కళ్ళలో రూపంలా ఉండాలి...

బ్రతుకు దీపంగా వెలగాలి...

మనసులో ఊహించుకొని దగ్గరకు తీసుకొని సేద తీరాలి.

నిజం చెప్పాలంటే ఆమె జ్ఞాపకాలు నాకు ఆక్సిజన్‌లా పనిచేస్తాయి. క్షణానికోమారు జన్మను ఇస్తుంటాయి.

'... ... ...'

అతగాడి దగ్గరున్న మీ ఫోటో మీ తోటి ఎమోషనల్ లైఫ్... ఓ గుప్పెట సందిట్లోని రహస్యం...' అతగాడు అన్న మాటల్ని చెప్పుకుపోతోంది ఆమె.

'కట్టుబాట్లు ఉండాలి... గౌరవంగా బ్రతకాలి'.

తాను ఎప్పుడూ ఇష్టపడే ఆ పాట మధురం ఆ క్షణాన కోమలిని వెక్కిరింతకు గురి చేస్తూనే ఉంది.

•